మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 23 అక్టోబరు 2024 పేజీలు 8




# స్వయం ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయం

- పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎస్సీ ఎస్టీ హబ్ సెల్ ఏర్పాటు,
- దేశంలోనే మొదటిసారిగా నాగర్ కర్నూల్ జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు.
- నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్‌కర్నూల్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ హాల్ నందు నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం పార్లమెంటు పరిధిలోని సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి, ఆర్థికం గా ఎలా బలపడాలి, వారి ప్రాంతాలకు ఎలాంటి పరిశ్రమలు నిర్మించుకోవాలి అనే అంశాల మీద అహగాహన సదస్సు లో ఎంపీ డాక్టర్ మల్లు రవి తో కలిసి ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కుచకుళ్ల రాజేష్ రెడ్డి అధ్యక్షత వహిస్తూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని సంకల్పంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం సంతోషదా యకమని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. దేశంలోనే మొదటిసారిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అవగాహన సదస్సు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో నిర్వహించడం ఆనందదాయకమని తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లురవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి మెగా రెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లా కలెక్టర్లు, మూడు జిల్లా అదనపు కలెక్టర్లు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు, జాతీయ,రాష్ట్ర, జిల్లాల ఉన్నతాధికారులు, జిల్లాల అధికారులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ నాగర్‌కర్నూలు పార్లమెంట్‌పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో దేశంలోని వివిధ ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో స్థానిక ఎన్జీవో సంస్థ అవార్డు సహకారంతో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అయ్యే అన్ని రకాల సంక్షేమ పథకాలను నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం ప్రజలు ఉపాధి అవకాశాలను పెంపొందించు కునే విధంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, దేశంలోని వివిధ రకాల బ్యాంకులో అందిస్తున్న రుణాలు సబ్సిడీలు ప్రజలకు తెలిసే విధంగా బ్యాంక్ అధికారులచే స్థానిక యువతకు అవగాహన కల్పించామని తెలిపారు. సూక్ష్మ చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలను స్థాపించడానికి కావలసిన వనరులు నైపుణ్యాలు పెట్టుబడి పలు అంశాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. డిగ్రీ పూర్తి చేసిన యువత సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ దిశగా ప్రయత్నాలు ప్రారంభించాలని, ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రైవేటు ఉద్యోగాలు కూడా అనేకం ఉన్నాయని, నిత్యం తమ యొక్క నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు కల్పించిందని వీటిలో టీచర్లు ఏఎన్ఎంలు లాంటి ఉద్యోగాలు ఉన్నాయని



భవిష్యత్తులో కూడా అనేక ఉద్యోగాలు కల్పిస్తామని తెలియజేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నిరుద్యోగ యువతను వ్యాపారవేత్తలుగా మార్చే విధంగా మూడు జిల్లాల కలెక్టర్లు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నెల రోజుల తర్వాత డిసిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో 150 కోట్ల మిగతా 2లో

# ఏసీబీకి పట్టుబడ్డ మున్సిపల్ కమిషనర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో పెబ్బేరు మున్సి పాలిటీలో పనిచేస్తున్న కమిషనర్ ఆదిశేషు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఏసిపి డిఎస్పి కృష్ణా గౌడ్ వివరాల ప్రకారం... వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీపరిధిలో గల పలువార్డులలో పెయింటింగ్ పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌ను బిల్లు మంజూరు చేయాలంటే 25వేల రూపాయలు ముడుపులు ముటా చెప్పాల్సిందే అన్న కమిషనర్ మాటకు కాంట్రాక్టర్ 25,000 ఇవ్వలేను 20,000 ఇస్తానని ఒప్పందం కుదిరించు కున్నారు. కాంట్రాక్టుకు రావాల్సిన ఒక్కొక్క బిల్లు 83,930 రూపాయలు పెండింగ్లో ఉండగా పెండింగ్ లో ఉన్న బిల్లులు సాంక్షన్ చేస్తే లంచం ఇవ్వాలంటే డిమాండ్ చేశారు. సదర్ కాంట్రాక్టర్ ఇస్తానని ఒప్పుకోవడంతో ఒప్పందం కుదిరింది. దీంతో కాంట్రాక్టర్ ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఏసిబి అధికారుల ప్రణాళిక బద్ధంగా మంగళవారం 20,వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. అవినీతి తీసుకోవడంతో పాటుగా ఇచ్చే వాళ్ళ కూడా శిక్షకు అర్హులవుతారని సూచించారు. పెబ్బేరు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆదిశేషులు హైదరాబాదులో ఇంటిలో కూడా ఏసీబీ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. ఏసీబీకి పట్టుబడ్డ మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులను నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**కోస్గి మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లాలోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ అనుదీప్ తో ఆసుపత్రికి అవసరమైన మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి కొరత ఉన్న మందుల ఇండెంట్ ను తనకు పంపించాలని సూచించారు. ఆస్పత్రిలో పెయిన్ కిల్లర్స్, టీటీ ఇంజక్షన్స్ కొరత తీవ్రంగా ఉందని డాక్టర్ అనుదీప్ కలెక్టర్ కు తెలిపారు. అలాగే ఆసుపత్రికి జనరేటర్, రోగుల బంధువుల విశ్రాంతి షెడ్ అవసరం ఉందని కోరారు. పాత భవనాన్ని కూల్చివేసి ఆ స్థలంలో షెడ్డును నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సెక్యూరిటీ పరంగా ఒకరిద్దరు పోలీసులను ఆస్పత్రికి పంపించాలని డాక్టర్ అనుదీప్ ఎస్పీని కోరారు. కనీసం రాత్రివేళలో ఒక పోలీస్ కానిస్టేబుల్ ను ఆస్పత్రి లో భద్రత కోసం పంపించాలని కోరడంతో స్పందించిన ఎస్పీ రాత్రి వేళలో పెట్రోలింగ్ పార్టీ ఉంటుందని, ప్రత్యేకంగా ఆస్పత్రి లో పెట్రోలింగ్ చేసేలా స్థానిక పోలీసులను ఆదేశిస్తానని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ కలిసి ఆస్పత్రిలోనీ జనరల్, మెయిల్, ఫిమేల్, నర్స్, మెడికల్, రికవరీ, పీడియాట్రిక్ వార్డులను పరిశీలించారు. ఆయా వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఇటీవలే ప్రసవం చేసుకున్న ఓ తల్లి వద్దకు వెళ్లిన కలెక్టర్ తల్లి ఒడిలో ఉన్న ముద్దులొలికే పసి పాపను చూసి ఎంత బరువు ఉన్నాడని తెలుసుకుని, ఆ తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రికి సరిపడా వైద్య సిబ్బంది ఉన్నారా లేదా అని అక్కడి వైద్యాధికారిని ప్రశ్నించారు. కోస్గి ప్రభుత్వ ఆస్పత్రిలో ఇంకా సిబ్బంది అవసరమైతే తనకు తెలియజేయాలన్నారు. ఆసుపత్రికి రోజు ఎంతమంది రోగులు ఆస్పత్రి కి మిగతా 2లో

# ప్రజల సొమ్మును లూటీ చేస్తున్న ప్రభుత్వం..

**- మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రజా ప్రభుత్వం పేరట ప్రజల సొమ్మును లూటీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోల బాలరాజు అన్నారు మంగళవారం వరస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం అభివృద్ధి శూన్యం అని కాంగ్రెస్ పార్టీ హామీల విఫలంతో ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు. గుప్తనిధుల వేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రధాన అనుచరులు అక్రమా లకు కొనసాగిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం అచ్చం పేటలో అభివృద్ధి శూన్యం అని ఎద్దేవా చేశారు. మా ప్రభుత్వ హయంలో అచ్చంపేట నియోజకవర్గానికి ఎత్తిపోతల పథకం కోసం శంకుస్థాపన నిర్వహిస్తే శిలాఫలకాలు తొలగించి పనులను నిర్వహించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని పేర్కొన్నారు. నిజంగా అచ్చంపేట ప్రజలపై ప్రేమ ఉంటే ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అమలు కాని పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, నిజంగా ప్రజా ప్రభుత్వం అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలాన్నారు.మా ప్రభుత్వంలో మైలారం మైనింగ్ ని నిలిపివేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అడ్డగోలుగా మైనింగ్ త్రవ్వకాలు జరుపుతూ వేల కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. మైనింగ్ త్రవ్వకాలకు వ్యతిరేకంగా మైలారం గ్రామ ప్రజలు ధర్నాలు చేస్తే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం సరైంది కాదన్నారు.గుప్తనిధుల వేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రధాన అనుచరులే అమ్రాబాద్ మండలంలోని లక్ష్మాపూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయంలో గుప్తనిధులు త్రవ్వుతూ అడ్డంగా దొరికిన నేటికీ వారిపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, స్థానిక కౌన్సిలర్ రమేష్ రావు, మిగతా 2లో

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

వస్తుంటారని డాక్టర్‌ను ప్రశ్నించారు. ఆస్పత్రి వైద్యులందరిని పిలిచి ఎవరెవరు ఏఏ విభాగాలు చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని, ఎంతమంది స్పెషలిస్టులు ఉన్నారని, ఆస్పత్రి పరికరాలను వినియోగిస్తున్నారా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరికరాలను వినియోగించకపోతే నారాయణపేట ఆసుపత్రికి తరలించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మార్కెట్ చైర్మన్ భీమప్ప, వైస్ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుండుమల్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించేందుకు వెళ్ళారు. కేంద్రానికి తాళం వేసి ఉండడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ 12:30 గంటలకే కేంద్రాన్ని ఎలా మూసివేస్తారని, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ను కలెక్టరేట్ కు పిలిపించాలని పి.ఆర్. ఏఈ విలోక్ కు సూచించారు.

## ప్రజల సొమ్మును లూటీ చేస్తున్న ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ సీనియర్ నాయకులు అమీనొద్దీన్, కేటి తిరుపతయ్య, బల్మూర్ మండల సింగిల్ విండో చైర్మన్ జబ్బు నర్సయ్య యాదవ్, పదర మాజీ జడ్పీటీసీ రాంబాబు నాయక్, ఉప్పునుంతల, చారకొండ మండలాల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, రవీందర్, నాయకులు శంకర్ మాదిగ, షేక్ ఖలీల్, గంట్ల సురేష్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి - ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సాధారణ బదిలీల్లో భాగంగా, మహబూబ్ నగర్ మండలం విద్యుత్ శాఖ ఎఇ గా నర్సి రెడ్డి, హన్వాడ మండలం విద్యుత్‌శాఖ ఎఇగా దేవేందర్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, మంగళవారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాల్సిన బాధ్యత మీ పైన ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుద్దారం సుధాకర్ రెడ్డి, ఆరీఫ్, జకి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఎస్ఈని సన్మానించిన భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ ఎస్సీగా పదోన్నతి పొందిన సంజీవ రెడ్డినీ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శాసమొల బాలప్ప కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు ఘనంగా ఏస్ ఈ నీ సన్మంచిండం జరిగింది.

## అఖిల భారత కబడ్డి టోర్నీకి పేట విద్యార్థులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** స్థానిక చిట్టి వర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో బిఏ ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం చదువుతున్న నిఖిత మరియు శివ కుమార్ అఖిల భారత కబడ్డీ టోర్నీకి ఎంపిక అయ్యారు. ఈ టోర్నీ తమిళనాడు లోని అలగప్ప యూనివర్శిటిలో జరగనుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సి వసంత మరియు ఇతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు .

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు : ఎస్సై మాధవరెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని గుండూరు గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను కానిస్టేబుల్ పట్టుకొని విచారించినట్లు ఎస్సై తెలిపారు, అదే గ్రామానికి చెందిన డ్రైవర్ సైదులు, ట్రాక్టర్ ఓనర్ తుమ్మల రామచంద్రయ్య అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని తెలుసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి వెల్లడించారు, అక్రమంగా ఎవరు ఇసుక ను తరలించిన కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై పేర్కొన్నారు.

# ఐక్యమత్యంతో శేర్‌పల్లి పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

## - అదనపు గదుల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించండి - ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దాతల సహకారం ఉన్న గ్రామం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుంది శ్రీరంగాపురం మండలం శేరుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గ్రామస్తుడు అయినటువంటి నాగరాజు తన సొంత నిధులతో పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధ జల కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ రకరకాల పూల వర్షాన్ని కురిపించి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దాన గుణం ఉన్న వ్యక్తులు గ్రామ అభివృద్ధి కాంక్షించే యువకులు ఉన్న గ్రామం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు పాఠశాలలో సరైన గదులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే అత్యవసరంగా రెండు గదులను వెంటనే నిర్మించాలని అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు తాను చేస్తానని గ్రామస్తులు సూచించారు విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్కు" శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు దీంతో రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసి మూడవ తరగతి నుంచి డిగ్రీ వరకు అత్యుత్తమ విద్యను అందించేందుకు ఈ ఎడ్యుకేషనల్ హబ్బులు ఉపయోగపడతాయని ఆయన వివరించారు మహిళా సంఘాల బలోపేతం కోసం ఇప్పటికే అన్ని రకాల చర్యలు చేపట్టిందని పాఠశాల విద్యార్థులకు దుస్తుల తయారీ ఆర్టీసీ బస్సులు కొనుగోలు మహిళా సంఘాల భాగస్వామ్యం లాంటి అనేక చర్యలు చేపట్టి తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ సర్కారు ముందుకెళ్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో సిద్ధని డీజిల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నాగరాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా గ్రామస్తులకు సైతం తాగునీటి శుద్ధ జలాన్ని అందించేందుకు సహకరిస్తానని ముందుకు వచ్చిన ఆయనను ఎమ్మెల్యే సన్మానించారు యువకులు ముందుకు వచ్చి గ్రామంలో మూకుమ్మడి శ్రమదాన కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని దాంతో గ్రామానికి అత్యుత్తమ పురస్కారాలు చేత లభిస్తాయని ఆయన యువకులకు సూచించారు కన్న తల్లిదండ్రులను జన్మనిచ్చిన గ్రామాన్ని ఎప్పుడు కూడా మరువకూడదని ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన మన చిరునామా జన్మనిచ్చిన గ్రామమే అవుతుందని గ్రామానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించేలా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు ఉండాలని తనవంతు సహాయ సహకారాలు ఎప్పటికి అందిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు భారతి, ఎంపీడీవో రవి నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మండల నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సొంత ఖర్చులతో పోచమ్మ ఆలయం ఏర్పాటు : దాత అభిమన్యు రెడ్డిని అభినందించిన గ్రామస్తులు



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోగల నందిగామ గ్రామంలో పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని బీఆర్ఎస్ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి తన నాయనమ్మ రేణుకా దేవి జ్ఞాపకార్థంతో నిర్మించారు. మంగళవారం నందిగామ గ్రామంలో నిర్వహించిన పోచమ్మ, పోతురాజు, నాగులు, బొడ్రాయి దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి చించోడు అభిమన్యు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అడగగానే గ్రామంలో అమ్మవారి దేవాలయ ఏర్పాటుకు కృషిచేసిన అభిమన్యు రెడ్డికి గ్రామస్తులు సాధారంగా స్వాగతం పలికారు. అనంతరం అభిమన్యు రెడ్డి దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు, అభిమన్యు యువసేన సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా అమలు చేయాలి - రైతు సంఘం నాయకులు నరసింహ



**అలంపూర్ మేజర్ న్యూస్:** నేడు అలంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని స్థానిక గాంధీ విగ్రహం దగ్గర రైతు సంఘం మండల నాయకులు బి.నరసింహ రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.కె.ఈదన్న పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని లక్షల మంది రైతులు రబీ సీజన్ లోనైన రైతు భరోసా వస్తుందని ఎన్నో ఆశలతో వేచి చూసిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వము మొండి చెయ్యి చూపడం తగదన్నారు దీనివలన రైతులు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా అప్పులు చేయడం జరిగిందని ఈ అప్పుల భారంతో రైతులు వ్యవసాయ రంగానికి దూరమయ్యే పరిస్థితి ప్రభుత్వమే ఏర్పరచిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి కె.వెంకటస్వామి,రైతులు టి.మద్దిలేటి,శ్రీనివాసులు,సత్యరాజు, మహమూద్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

రూపాయలతో నాగంకర్నూల్‌లో లోన్‌మేళా నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

●నిరుద్యోగ యువతకు ఇంత పెద్ద స్థాయిలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...%% విద్య నైపుణ్యం తో పాటు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యువత స్వయం ఉపాధి లక్ష్యంగా కృషి చేయాలని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలతో పాటు యువతకు ఉద్యోగ కల్పనపై అవగాహన కల్పించేందుకు 50 లక్షల రూపాయలను తన నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అందుకు జిల్లాల కలెక్టర్లు ప్రతి జిల్లాలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేలా సమాచారాన్ని పొందుపరిచి ఒక పుస్తకం రూపంలో రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ, 50వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు అనేక ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే అనేక పథకాలను అమలు చేస్తుందని ప్రతి సమగ్ర సమాచారాన్ని నిరుద్యోగులకు చేరే విధంగా ఒక ప్రత్యేక సమాచార పుస్తకాన్ని ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రతి కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, వివిధ సంస్థల ప్రైవేటు రంగాల్లో యువతకు నైపుణ్య అవకాశాలు,శిక్షణ, అవగాహన కనిపించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు.

●జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు, అందించే రుణాలు ,సబ్సిడీలు స్థానిక యువతకు తెలిసేలా వారు ఉపయోగించుకునేలా బ్యాంకు ప్రతినిధులు సరైన అవగాహన కల్పించాలని సూచించారు. యువత వ్యాపారవేత్తలుగా మారడానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

●శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో వివిధ ప్రైవేటు రంగాల్లో ఉన్నత స్థాయిలో రాణించిన పారిశ్రామిక వేత్త లను ఆదర్శంగా తీసుకొని, నైపుణ్య అవకాశాలను పొందుపరచుకొని జీవితంలో పారిశ్రామికవేత్తలుగా రాణించి పదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనేక సంస్థలను రప్పించి అవగాహన కల్పించడం యువతకు ఇది ఒక సువర్ణ అవకాశం అని శాసనమండలి సభ్యులు అభివర్ణించారు.

## బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి
### -సిఎఫ్ఎల్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి



**లింగాల,మేజర్ న్యూస్:** బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎస్టి, సిఎఫ్ఎల్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాయవరం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లింగాల ఆధ్వర్యంలో గ్రామ స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 436 రూపాయల ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమాయోజన,20 రూపాయలతో కూడిన ప్రధాన మంత్రి సురక్షబీమా యోజనలతో పాటు ఆటల్ పెన్షన్ యోజన ,సుకన్య సమృద్ధి యోజన పథకాల గురించి వివరించారు. బీమా చేయించుకుంటే ఆపద సమయాల్లో బాధిత కుటుంబాలకు రూ.2లక్షల వరకు ప్రమాద భీమా సొమ్ము అందించడం జరుగుతుందన్నారు.భీమా చేయించుకొని ధీమాగా ఉండాలని అన్నారు. స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ భద్రత, డిజిటల్ సేవలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మన్సూర్, రూపేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పాల బిల్లులు తక్షణమే విడుదల చేయాలి



**నవాబుపేట మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల కేంద్రంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని పాడి పారిశ్రామిక సంఘం అధ్యక్షుల సమావేశం జరిగింది.పాడి పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి రాజకుమార్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పాల రైతులకు రావలసిన బిల్లులు ఆలస్యంగా రావడం వలన పాడి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కావున పెండింగ్ లో ఉన్న పాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈకార్యక్రమంలో కామారం నరసింహులు, అజర్ అలీ, పోమాల్ నరేష్, రుద్రారంశేఖర్ గౌడ్, చంద్రకాంత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, గోపాల్, రమేష్, మల్లరెడ్డి, రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి చేను పనులకు వెళ్ళిన బాలకార్మికుల విముక్తి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పత్తి చేను పనులకు వెళ్ళిన బాలకార్మికుల విముక్తి. తెలకపల్లి మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామ శివారులో ముగురు పిల్లల కు విముక్తి కల్పించి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచినట్లు చైల్డ్ లైన్ కేసు వర్కర్ కవిత, కౌసులర్ యశ్వంత్ తెలిపారు.మంగళవారం చైల్డ్ లైన్ %ఢ% కోనేర్ సంస్థ ఆధ్వర్యం లో తెలకపల్లి మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామ శివారులో జంపల్లి మధుసూధన్ రెడ్డి రైతు వ్యవసాయ పొలంలో పత్తి చేను పనులకు బల్మూర్ మండల పరిధిలోని చెంచు గూడెం కు చెందిన ఇద్దరు అమ్మాయిలు ఉడుతనూరి మహేశ్వరి.(12), శీలం గీతాంజలి (13), లింగాల మండల పరిధిలోని మగ్దుం పూర్ గ్రామానికే చెందిన పి కార్తీక్ (11), విముక్తి కల్పించి వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి, ఆనంతరం తల్లి తండ్రులకు అప్పజేపడం జరిగినది.18 సం,, రాల లోపు పిల్లల పత్తి చేను పనులకు పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చైల్డ్ లైన్ కేస్ వర్కర్ కవిత, కౌసులర్ యశ్వంత్ ,హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ లవకుశన్, కోనేర్ సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు. అసిస్టెంట్ కోఆర్డినేటర్ లు శ్రీనివాస్ యాదవ్. జాకీర్ హుస్సేన్. తది తరులు పాల్గొన్నారు.

## టీచర్ల పై పెత్తనం కోసమే అడ్డ దారులు
### - ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల పై పెత్తనం చేసేందుకే సస్పెండ్ అయిన గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కాంప్లెక్స్ స్కూల్స్ ఎంపిక చేసు కున్నారని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారు లు సైతం వారికి పూర్తిగా సహకరించారని ఆరోపించారు. పారదర్శకంగా పని చేద్దామనుకున్న ప్రజా ప్రభుత్వానికి ఇలాంటి వారితో చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. సస్పెండ్ అయిన జీ హెచ్ ఎంలను పాత పాఠ శాల లో కాకుండా వేరే పాఠశాలలు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచాలని సెక్టోరియల్ మానిటరింగ్ అధికారి రాజేంద్ర కుమార్ తెలిపారు.మంగళవారం కోస్గి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సంగ్రహణాత్మక మూల్యాంకనం -1 జరుగుతున్న తీరును గమనించారు. 99శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్టుగా వీరు గుర్తించారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు.అదే విధంగా నేషనల్ అచ్యుమెంట్ సర్వేలో భాగంగా గతంలో జరిగిన రెండు పరీక్ష పేపర్లను భవిష్యత్తులో జరిగే పరీక్ష పేపర్లను6, 9 తరగతుల పిల్లలకు వివరించి చివరి పరీక్షల కోసం సిద్ధం చేయాలని సూచించారు.ఎఫ్ ఏ1మరియు ఎఫ్ ఏ 2 పరీక్షల నిర్వహణ అనంతరం ఐఎస్ ఎంఎస్‌లలో నమోదు చేశారా లేదా,సీసీ ఈ రిజిస్టర్ లో నమోదు చేశార అని పరిశీలించారు. ప్రశస్త్ యాప్ లో పిల్లల యొక్క వివరాలను యాప్ లో నమోదు చేసి ఈనెల 24వ తేదీ వరకు పూర్తి చేయాలని సూచించారు. ఏకరూప దుస్తుల వివరాలను కూడా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. సంగ్రహణాత్మక పరీక్ష 1 పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను మూల్యాంకనం చేసు వెంటనే ప్రగతి పత్రాలను విద్యార్థులకు అందజేయాలని ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డికి సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల సందర్శనలో యాదయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జరగబోయే మండల స్థాయి సీఎం కప్పు ఆట పోటీలకు స్థల పరిశీలన



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలో త్వరలో మండల స్థాయి సీఎం కప్ ఆట పోటీలు నిర్వహిస్తున్నారు ఈ ఆట పోటీలకు గాను నాలుగుచోట్ల అధికారులు స్థల పరిశీలన చేశారు. ఈ స్థల పరిశీలనలో అధికారులు మండల తహసిల్దార్ జ్యోతి, మండల ఎంపీడీవో వెంకటయ్య, మండల ఎంఈఓ రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు బషీర్ , సతీష్, సుబ్బన్న, రఘు లు ఉన్నారు. అధికారులు మాట్లాడుతూ మండల పరిధిలో నాలుగు చోట్ల స్థల పరిశీలన చేశాము ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో, శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పరిశీలన చేశాము. చివరగా తిక్క వీరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో క్రీడాస్థలంలో నిర్ణయించారు. దేవాలయ కమిటీ వారితో మాట్లాడి మిగతా పనులు చూస్తామని క్రీడాకారులు పెద్ద ఎత్తున ఇట్టి ప్రోగ్రామ్ కు పాల్గొని టోర్నమెంట్ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ టోర్నమెంట్లో నిర్వహించు క్రీడలు వాలీబాల్ , కబడ్డీ ,ఖో - ఖో అండర్ 14 సంవత్సరాల మరియు 18 సంవత్సరాల బాల , బాలికలకు ఆట పోటీలు నిర్వహించబడును, కావున ఆసక్తి గల క్రీడాకారులు తప్పనిసరిగా మీ యొక్క ఆధార్ కార్డు తీసుకొని రావలెను. ఎవరైనా పాల్గొనే క్రీడాకారులు ఉన్నట్లయితే పి ఈ టిలు సుబ్బన్న, రఘు, సూర్యచంద్ర లను సంప్రదించాలని అన్నారు.

## తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు
### - హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ యువ నాయకులు 2వ వార్డు ఇన్చార్జ్ ముంత బాల్ రాజు యాదవ్



**కొత్తకోట మేజర్ న్యూస్:** తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ స్థాపనకు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కొత్తకోట మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ యువ నాయకులు 2వ వార్డు ఇంచార్జ్ ముంత బాల్ రాజు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు.. పోలీసుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ స్థాపనకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని పోలీసు అమరవీరులతో పిల్లలతో పాటు, ప్రస్తుతం విధుల్లో ఉన్న పోలీసులు, ఇతర యూనిఫాం సర్వీస్ డిపార్ట్‌మెంట్‌లకు చెందిన సిబ్బంది పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చదువును అందించేలా పాఠశాలను సిద్ధం చేయనున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రాష్ట్ర హెూంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్త సోమవారం జీవో జారీ చేశారని తెలిపారు. అయితే ఈ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనాన్ని నిర్మించేందుకు రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో స్థలాన్ని కూడా కేటాయించి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన కూడా చేసినట్లు పేర్కొన్నారు. ఏదేమైనా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుందనే నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు.

## ఓ జడ్జికి ఘన వీడ్కోలు, మరో జడ్జికి ఘన స్వాగతం



**నారాయణపేట ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట కోర్టు కాంప్లెక్స్‌లో మంగళవారం బదిలీ అయిన జడ్జికి న్యాయవాదులు ఘనంగా వీడ్కోలు పలికి బదిలీపై ఇక్కడికి వచ్చిన జడ్జికి ఘన స్వాగతం పలికారు.నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాస్ నిర్మల్ కోర్టుకు బదిలీ అయ్యారు. ఆయనను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.అలాగే సీనియర్ సివిల్‌జడ్జిగా ఇక్కడికి వచ్చిన వింద్యానాయక్ ను అలాగే సన్మానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జడ్జి జాకియా సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామా జీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,కార్యదర్శి భీంరెడ్డి,సీనియర్ న్యాయవాదులు మనోహర్ రెడ్డి.డి.వెంకట్ రెడ్డి,న్యాయవాదులు పి.పి.ఆకుల బాలప్ప, సలీం, నారాయణ,సతీష్ గౌడ్, నర్సింహులు, కూర్మన్న, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏ పీఆర్సీలు ఇవ్వాలని నల్ల బ్యాడ్జిల నిరసనతో తపస్ డిమాండ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దామరగిద్ద మండపం యందు పాఠశాల స్థాయిలోనల్ల బ్యాడ్జిల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టడం, నూతన నియమాకాలు వెంటనే పూర్తి చేయడం ఎంతో అభినందనీయమే కానీ ఉపాధ్యాయ ఉద్యోగులకు హక్కుగా రావలసిన డిఏలు, పిఆర్సిని గతంలో ఎన్నడూ లేని విధంగా జాప్యం చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్, సత్యనారాయణ తపస్ నాయకులు రాష్ట్ర బాధ్యులు గుంపు బాలరాజు, జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణరెడ్డి ,జిల్లా నాయకులు తిరుపతయ్య ,బసిరెడ్డి, అంబరీష్ ,కనకప్ప, శంకర్, జానకి రాములు విజయలక్ష్మి ,జ్యోతి, సునీత, సౌజన్య ,పావని తదితరులు పాల్గొన్నారు

**IN THE COURT OF THE DISTRICT CONSUMER DISPUTE REDRESSAL COMMISSION AT:: MAHABUBNAGAR**

I.A.No. of 2024
In
C.C.No. 28 of 2024

Between:
K. Manjula
...Complainant
And,
The Branch Manager AAkshara Chit Fund Pvt. Limited, Mahabubnagar and another
...Opposite parties

**NOTICE**

To
1. The Branch Manager, Akshara Chit Fund Pvt. Limited, Mahabubnagar Branch # 55-1-9-1st Floor, Laxminagar Colony, Opp: Padmavathi Colony, Bustand, Mahabubnagar Town and District. (Opposite Party No.1)

Take notice that the above C.C. filed for return of chit amount with interest U/Sec.35 of the Consumer Protection Act, against you and another and it is posted on 30-10-2024 for your appearance, in person or through an Advocate in case you failed to appear before this Hon'ble Court on 30-10-2024 at 10:30a.m the petition will be decided by setting you as exparty.

// By the order of the Court//
**M. Chennayya Goud**
**Advocate, H.No.1-6-43/3/A,**
**Station Road,**
**Mahabubnagar Town and District**
**Cell No:9848895428**

## ఘనంగా గ్యార్వీ పండుగ వేడుకలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో ముస్లిం సోదరులు గార్వీ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్యార్వీ పండుగ పురస్కరించుకొని మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని జెఎన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,సీఐ నాగార్జున, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యార్వీ మాసంలో ముస్లీం సోదరులు కుల మతాలకతీతంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అంతకంటే ముందు జేఎన్ యూత్ సభ్యులు కూరగాయల మార్కెట్ రోడ్డు నుండి భారీ ర్యాలీతో పట్టణంలోని మహబూబ్ సుభాని దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్,ఎస్సై మాధవరెడ్డి, కౌన్సిలర్లు షానవాజ్ ఖాన్,షేక్ ఏజాస్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, నాయకులు మసూద్,రేష్మ బేగం, ఖాదర్, జమ్ముల శ్రీకాంత్, సంతుయాదవ్, జేఎన్ యూత్ సభ్యులు జహీర్, సాజిద్, మహమూద్, ఇంతియాజ్, సల్లు, ఇలియాస్, ఫిరోజ్,సొహెల్, షారు, రియాజ్, షఫీ, తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ఐటిఎస్ఎస్ ట్రైనీ అధికారులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ట్రైని కలెక్టర్స్ మనోజ్ కుమార్ యాదవ్,ఉత్తర ప్రదేశ్ అయోధ్య,రిషబ్ జైన్ ,ఐఎఫ్ఎస్, సిమ్రాన్ భరద్వాజ్ ఐపీఎస్,ఢిల్లీ ఆదర్శ్ ఐటిఎస్ కేరళ దివ్య, పాఠశాలకు విచ్చేసి, పాఠ శాల విద్యార్థులతో ఇంటరాక్ట్ కావడం జరిగింది .ముందుగా స్కూల్ ప్రొఫైల్ పరిశీలించిబీ విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాల ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఫర్నిచర్ , సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ,లైబ్రరీ, డైనింగ్ రూ మ్, టాయిలెట్స్, గ్రౌండ్ సరౌండింగ్స్, మొదలగునవి పరిశీలించి విద్యార్థులు అందరితో వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారిని మోటివేట్ చేస్తూ ఉన్నత విద్యా ప్రమాణాలు ఎలాపెంచుకోవాలోవివరించడం జరిగింది. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు (ఎఫ్.ఎ.సీ) డి.గౌరీశంకర్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రతాప్, రాజేందర్, రామకృష్ణ,యువరాజు, జయరాజు, సంపత్ కుమార్ లు మరియు పాఠశాల కాంప్లెక్స్ సిఆర్పి అజంపష లు పాల్గొన్నారు మిగతా ఉపాధ్యాయులు పరీక్షల ఇరిగేషన్ కు వెళ్లియున్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పౌష్టికాహారం తోనే పిల్లల ఎదుగుదల ఉంటుందని అంగన్వాడి టీచర్ అలివేలు అన్నారు. మంగళవారం పట్టణం లోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో ఆరు నెలల చిన్నపిల్లలకు




తల్లుల సమక్షంలో అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు, చిన్నారులకు ఏడు నెలల నుండే తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారము ఇవ్వాలని తెలిపారు, పిల్లల తల్లులు కూడా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు, ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10-30 గంటలకు,స్థానిక పారిశ్రామిక వాడలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్షుడు ఎ.రాజసింహుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి సమావేశంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సకలజనుల సమ్మె పోలీస్ కేసులు,ఇతర సమస్యలపై చర్చించబడునని ఆయన తెలిపారు. కనుక ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# చైర్మన్ గారు.. సంజాపూర్‌ను పట్టించుకోండి..

- అస్తవ్యస్తంగా డ్రైనేజ్ వ్యవస్థ - ఇండ్లు, పాఠశాల మధ్యలో నిల్వ ఉన్న మురుగు నీరు
- ఈగలు, దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, విద్యార్థులు - పారిశుద్ధ్య పనులు కూడా చేయట్లేదని ప్రజల ఆరోపణలు
- సీసీ రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ప్రజల వేడుకోలు







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సంజాపూర్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని మున్సిపల్ చైర్మన్ గారు సంజాపూర్‌ని పట్టించుకోండి అని మంగళవారం సంజాపూర్ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. 9వ వార్డు నుండి గెలుపొంది మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ సత్యం తమ వార్డులో కనీస మౌలిక వస్తువులు కూడా కల్పించలేకపోతున్నారని ప్రజలు ఆరోపించారు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ఇండ్ల మధ్యలోనే మురుగునీరు నిల్వ ఉండడంతో ఈగలు, దోమలతో కాలనీ ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంజాపూర్ ప్రజలు బక్కయ్య, అనసూయ, జంగమ్మ, చిన్న ఎల్లమ్మ ఆరోపించారు, రాత్రి అయ్యిందంటే చాలు దోమల బెడదతో సతమతమవుతున్నామని కనీస శానిటేషన్ పనులు కూడా సంజాపూర్ లో చేయడం లేదని ప్రజలు తమ గోడును విన్నవించుకున్నారు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నామని, కొన్నిచోట్ల రోడ్డుపైనే మురుగునీరు ఫారుతుండడంతో తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామన్నారు, మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన నాటినుండి సంజాపూర్ వైపు చుట్టపు చూపులా కూడా రావడం లేదని ప్రజలు ఆరోపించారు, ఇప్పటి వరకు సంజా పూర్ లో ఒకటి, రెండు చోట్ల డ్రైనేజీ కాలువలు నిర్మించారని, అనేక చోట్ల లో డ్రైనేజీ కాలువలు నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొన్నారు, సీసీ రోడ్లు లేక వర్షాకాలంలో రోడ్లన్నీ బురదమయంగా తయారవుతాయని తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామన్నారు, మా వార్డు నుండి గెలుపొందిన ఎడ్మ సత్యం చైర్మన్ కావడంతో ఎంతో సంతోషించామని, సంజాపూర్ మరింత అభివృద్ధి చెందుతుందని కళగన్నామన్నారు, కళ కళ గానే మిగిలింది తప్ప అభివృద్ధికి నోచుకోలేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్ని మార్లు సంజాపూర్ సమస్యలపై చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని సంజాపూర్ ప్రజలు పేర్కొన్నారు, వర్షాకాలం కావడంతో పిచ్చి మొక్కలు అస్తవ్యస్తంగా పెరిగి కాలనీలోని ఇండ్లలోకి పాములు వస్తున్నాయని సంజాపూర్ ప్రజలు తెలిపారు, మీద మిటమిట లోన లోటలోట అన్న చందంగా ఎంట్రెన్స్ లోనే సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మించారని, సంజాపూర్ కాలనీలలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు, వీధి దీపాలు కూడా పాడైపోయిన రెండు మూడు నెలలకు అమర్చుతున్నారని తెలిపారు, అదేవిధంగా అంగన్వాడి కేంద్రం కూడా శిథిలావస్థలో ఉందన్నారు, కనీస విద్యుత్ వసతి కూడా లేదని, ఫ్యాన్లు లేక దోమలతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి, శానిటేషన్ పనులు కూడా ఎప్పటికప్పుడు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం....**

మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీలు, సిసి రోడ్లు శుద్ధి చేయిస్తున్నాం, దోమల బెడద లేకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తున్నాం,

**- ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ శివ**



ఇండ్ల మధ్యలో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది, దోమలతో అనారోగ్యాలకు గురవుతున్నాం, డ్రైనేజీలు కూడా తీయడం లేదు, రోడ్లపై మురుగునీరు పారుతుంది, మున్సిపల్ చైర్మన్ కు ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు, డ్రైనేజీలు, సిసి రోడ్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి.

**- చిన్న ఎల్లమ్మ, సంజాపూర్ కాలనీవాసి**

## రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.మల్లారెడ్డి, బి.విజయకాంతరావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు ఈ నెల 20న మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన పది కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో మాగనూరు మండలం , వడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తిమ్మప్ప, వంశీ ,అరవింద్, నవీన్, వరుణ్ పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి, పోటీలలో విజయం సాధించి, రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల జిహెచ్ యం ,గురు రాజారావు, పిడి రేణుక మంగళవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు నవంబర్ 4 నుండి 6 వరకు జనగాం జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో పాల్గొంటారని పిడి రేణుక తెలిపారు. పాఠశాల హెచ్ యం గురు రాజు మాట్లాడుతూ మొదటిసారిగా మా పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, క్రీడలకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలుపుతూ, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను ,అందుకు కృషి చేసిన పిడి రేణుకను హెచ్ఎం అభినందించారు. రాష్ట్రస్థాయి సైకలింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, పాఠశాల జిహెచ్ఎం గురు రాజారావు, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ప్రమాదకరంగా కాలేజీలో ముళ్ళకంప చెట్లు

- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకముందే చెట్లను తొలగించాలని కోరుతున్న విద్యార్థులు
- కంపచెట్ల చాటున ఆకతాయిలు మద్యం తాగి విద్యార్థులలో పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే అవకాశం ఉంది





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ పరిధి లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు కంప చెట్లు విపరీతంగా పెరిగి కళాశాలకు ఇబ్బందికరంగా మారడమే కాకుండా విద్యార్థినీలు అటు సైడ్ నుండి వచ్చే ప్రమాదకరంగా కూడా ఉన్నవి కాబట్టి మున్సిపల్ అధికారులు స్పందించి అట్టి కంప చెట్లను పూర్తిగా తొలగించి విద్యార్థినిలను రక్షించాలని కళాశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే ఎంతో మంది పోరాటంతో ఐజ ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయబడింది. అట్టి కళాశాలకు ఈరోజు కంపచెట్ల బెడద తప్పట్లేదు అప్పటి ప్రభుత్వం కళాశాలకు విశాలమైన విస్తీర్ణమైన భూమి ఇచ్చారు దానిలో కళాశాల నిర్మించగా మిగిలి ఉన్న భాగాన్ని కాంపౌండ్ గా ఏర్పాటుచేసి కళాశాలలో క్రీడా ప్రాంగణంగా మార్చారు క్రీడా ప్రాంగణంలో ప్రస్తుతం పిచ్చి మొక్కలు కంపచెట్లు ఏపుగా పెరిగి పొదలుగా ఏర్పడ్డాయి, ఈ పొదల చాటున అనేకమంది ఆకతాయిలు మద్యం ప్రియులు సాయంత్రం సమయంలో మద్యం తాగి చాలా ప్రమాదకరంగా ఉంటున్నారు. బాలికలు తరగతులు పూర్తిచేసుకుని ఇంటికి వెళ్లే సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. చాలామంది బాలికలు మాకు భయంగా కూడా ఉందని ఎన్నోసార్లు మా ఉపాధ్యాయులకు కూడా చెప్పేమని అన్నారు. ఐజలో క్రీడా స్థలం కూడా లేదు కాబట్టి దీనినే కంప చెట్లు అన్ని తీయించి క్రీడాస్థలంగా ప్రభుత్వంపరంగా మారిస్తే వృద్ధులు యువత వాకింగ్ కు, జాగింగ్ వెళ్లి వారి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇంతకుముందు పోలీస్ నియమకాల్లో భాగంగా ఈ గ్రౌండ్ లోనే చాలామంది ప్రాక్టీస్ కూడా చేసుకున్న విద్యార్థులు ఉన్నారు. కాబట్టి అధికారులు త్వరతగతిన స్పందించి కంపచెట్లను తొలగించి విద్యార్థులను క్రీడాకారులను కాపాడవలసిన విద్యార్థులు తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు కోరుతున్నారు.

## రాజకీయ పైరవీరులకు అతీతంగా నియామకాలను చేపట్టాలి : నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రాకొండ కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న అటెండర్ మరియు స్కావెంజర్ పోస్టులకు దరఖాస్తులు కొనసాగుతుండగా, ప్రజాప్రజల నుండి పైరవీలు నడుస్తున్నాయని సమాచారంతో నాగర్‌కర్నూలు జిల్లా స్వేరోస్ నాయకులు ఎంఈఓ ఆఫీసులో వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకల శివశంకర్ మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా తెలకపల్లి మండల మహిళ అభ్యర్థుల నుంచి వచ్చిన దరఖాస్తులలో మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టాలని తెలియజేశారు,అలా కాకుండా రాజకీయ నాయకుల సిఫార్లను తీసుకుంటే సహించబోమని అన్నారు. నియామకం అనేది పారదర్శకంగా మెరిట్ ఉన్న వారికే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ మబ్బు రాము, సంపత్ కుమార్ ,రాకేష్, తాళ్లపల్లి భాస్కర్, కృపవరం,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో గెలుపొందిన విద్యార్థికి సన్మానం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన సన్ షైన్ స్కూల్ విద్యార్థులు ఆదివారం మహబూబ్ నగర్ స్టేడియం గ్రౌండ్లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కరాటే పోటీలలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్ తో శిక్షణ పొందుతున్న సన్ షైన్ స్కూల్ విద్యార్థులు ఎం. స్రవంతి, బి.కార్తీక్ లు అండర్ 14 విభాగంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన, ఉపాధ్యాయ బృందం, కరాటే అకాడమీ ఫౌండర్ మాస్టర్ కేశవ గౌడ్ ,కరాటే కోచ్ అశోక్ తదితరులు విద్యార్థులకు శాలువాతో సత్కరించి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి నారాయణపేట జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం



**ధన్వాడ మేజర్‌న్యూస్:** డిఎ, పిఆర్సి పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ తపస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష లో భాగంగా పాఠశాల స్థాయి నల్ల బ్యాడ్జీలతో నిరసన చేశారు. ఇట్టి కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇట్టి కార్యక్రమంలో గాయత్రి, సంధ్యారాణి, శైలజ, స్రవంతి, సురేష్ బాబు, అశోక్, వెంకటేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

### - బచ్చు రాము, పట్టణ బిజెపి అధ్యక్షుడు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** 9 నెలల మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలని సోమవారం నుండి మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. మంగళవారం వనపర్తి పట్టణ అధ్యక్షుడు వారి దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారికి చెల్లించాల్సిన జీతాలు చెల్లించి వారిని ఆదుకొని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ను ఆయన కలిసి మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. త్వరగా పరిష్కరించని యెడల మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కమిషనర్ స్పందిస్తూ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు.

# మున్సిపాలిటీలో... బౌ... బౌ ... దాడులు

- ఏఎస్ఐ పై కాటు వేసిన కుక్కలు - ప్రజలు బయటకు రావాలంటే హడల్
- మున్సిపల్ కౌన్సిలర్ల తీర్మానాలు చెత్తకుండీలో - కుక్కలను అరికట్టలేని మున్సిపల్ అధికారులు





**అలంపూర్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలలో ప్రజలు తమ సొంత పనుల కొరకు బయటకు రావాలంటే హడలెత్తుతున్నారు. బయటకు వస్తే కుక్కలతో మాకు భయమేస్తుందని వాటితో ప్రమాదాలు ఉన్నాయని అనేకసార్లు సంబంధిత మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమాలను ప్రజల ఫిర్యాదులను స్వీకరించకుండా ఒకవైపు వింటూ మరోవైపు ప్రజల సమస్యలను వదిలేస్తూ మున్సిపాలిటీలో చాలా తీవ్రంగా ఉన్న కుక్కల సమస్యలను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు మున్సిపల్ అధికారులపై వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ సమావేశాలు నిర్వహించినప్పుడు మున్సిపాలిటీలో కుక్కల దాడులను అరికట్టాలని వెంటనే కుక్కలను మునిసిపాలిటీ నుండి వేరే ప్రాంతానికి తరలించాలని కౌన్సిలర్లు తీర్మానం చేసిన సందర్భాలు ఉన్న కౌన్సిలర్లు చేసిన తీర్మానాలను అధికారులు చెత్తకుండీలో పడేసినట్లు వారి తీర్మానాలను ఏమాత్రం పట్టించుకోకపోవడం ప్రజల చేత ఎన్నుకోబడిన కౌన్సిలర్లను అధికారులు ఏ మాత్రం సమస్యల పైన శ్రద్ధ చూపకపోవడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమా అంటూ మున్సిపాలిలో కుక్కలు ఎక్కువ ఉండడంతో ఏకంగా ఓ ఏ ఎస్ ఐ పై కుక్కలు దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలు కావడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. మున్సిపల్ అధికారులు కుక్కలను అరికట్టడంలో ఎందుకు విఫలమవుతున్నారని వాటిపై ఎందుకు శ్రద్ధ చూపడం లేదని మునిసిపల్ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంతకు అలంపూర్ లోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఉన్నారా లేదా మరియు పాలక మండలి సభ్యులు తీర్మానాలు చేసిన వాటిపై శ్రద్ధ చూపిస్తున్నారా లేక తూతు మంత్రంగా తిరుమనాలు చేస్తూ గాలికి వదిలేస్తున్నారా అటు అధికారులపై ఇటు మునిసిపల్ పాలకమండలి సభ్యులపై ప్రజలు మండిపడుతున్నారు. తీర్మానాలు చేస్తే ఎందుకు వాటిపైన కౌన్సిలర్లు శ్రద్ధ చూపడం లేదని ప్రజల సమస్యలను పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులే మున్సిపాలిటీలో నెలకొన్న తీవ్రమైన సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ లో కుక్కల బెరద చాలా తీవ్రంగా ఉన్నదని స్కూళ్లకు విద్యార్థులు చిన్న పిల్లలు వెళుతుంటారని ఏ సమయంలో కుక్కలు ప్రజలపై విద్యార్థులపై దాడులు చేస్తాయి తెలియని సందర్భాలు ఉన్నాయని వెంటనే అధికారులు పాలకమండలి కౌన్సిలర్లు వీటిపై చర్యలు తీసుకునే విధంగా ముందుకు పోవాలని ప్రజలు కోరుతున్నారు. అలంపూర్ మున్సిపాలిటీలో నెలకొన్న కుక్కల బెడదపై ఓసారి పరిశీలిద్దాం..

● **కౌన్సిలర్ల తీర్మానాలు తుంగలో తొక్కేసిన అధికారులు :** అలంపూర్ మున్సిపాలిటీలో కౌన్సిలర్లు చేసిన తీర్మానాలను మునిసిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా తుంగలో తొక్కేస్తున్నారని ఆరోపణలు మున్సిపల్ అధికారులపై దండిగా వెలుగెత్తుతున్నాయి. చిన్నారులపై కుక్కలు దాడులు చేసిన సందర్భాలు అలంపూర్ మున్సిపాలిటీలో అనేకం ఉన్నాయని ఆరోపణలు వెలుగుతున్నాయి. గతంలో అంబేద్కర్ కాలనీలోని వీనికుక్కలు ఒక చిన్న బాలుడు పై దాడి చేయడంతో అరుపులు కేకల మధ్య చిన్నారి కేకులు వేయడంతో అక్కడున్న చుట్టుపక్కల వారు వెంటనే స్పందించడంతో ప్రాణాలనుంచి ఆ చిన్నారి బయటపడడం జరిగింది. ఈ విషయం అంబేద్కర్ కాలనీకి చెందిన కౌన్సిలర్ కు మరియు మున్సిపల్ కమిషనర్ కు అంబేద్కర్ కాలనీవాసులు సమాచారం ఇవ్వడం జరిగింది స్పందించిన కౌన్సిలర్ వెంటనే అధికారులకు విషయం చేరవేయడంతో ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు కాలనీలలో ఉన్న వీధి కుక్కలను ఎందుకు అరికట్ట లేకపోతున్నారు ప్రజలకు జవాబు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపల్ అధికారులు మొద్దు నిద్రలో ఉండి కుక్కలను అరికట్టడం లేదని నిద్రమత్తులో ఉన్న మున్సిపల్ అధికారులపై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు ప్రజల సమస్యలపై సమావేశాలలో తీర్మానాలు చేసిన అట్టి తీర్మానాలను అధికారులు తూచా తప్పకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలు చేయాల్సిన బాధ్యత ఆలంపూర్ మున్సిపల్ అధికారులపై ఎంతైనా ఉన్నది. కానీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పాలకులు చేసిన తీర్మానాలను అమలు చేయకుండా తుంగలో తొక్కేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా మున్సిపాలిటీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ఉన్న ఆలంపూర్ మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకొని ఆలంపూర్ ప్రజలు ఇబ్బందులు పడుతున్న కుక్కల దాడులను అరికట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

●**ఏఎస్ఐ పై కుక్క దాడి :** అలంపూర్ మున్సిపాలిటీలోని కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో చిన్నారుల పైననే దాడులు కాక పెద్దమనుషులపై వృద్ధులపై కుక్కల దాడులు ప్రతిరోజు ఎక్కువ అవుతున్నాయని చెప్పవచ్చు. ఏకంగా ఆలంపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే ఏఎస్ఐ పై కుక్కలు దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలు కావడంతో ఆ ఏఎస్ఐ కుక్కల దాడులలో చాలా ఇబ్బంది పడుతున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దేవాలయ సమీపంలోని కుక్కల బెడదలు ఎక్కువగా ఉన్నాయని ఏకంగా వేలు నిర్వహిస్తున్న ఓ ఏ ఎస్ ఐ పై దేవాలయంలోని మ్యూజియం ముందు కుక్కలు ఎక్కువగా ఉండటంతో అక్కడే విధులు నిర్వహించి వస్తున్న ఏఎస్ఐ పై కుక్క దాడి జరగడంతో అతని కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏఎస్ఐ ఇంజక్షన్ వేయించుకొని గాయాల నుండి బయటపడడం జరిగింది. కుక్కలను ముందే మున్సిపల్ అధికారులు అరికట్టి ఉంటే ఇలాంటి దాడులు జరిగి ఉండేది కావని ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటీలో పెద్దలపైనే కుక్కల దాడులు ఇలా చెలరేగిపోతుంటే చిన్నారుల పైన దాడులు విచ్చలవిడిగా జరుగుతూ ఉంటాయని వెంటనే మున్సిపల్ అధికారులు కుక్కల దాడులు జరగకుండా అధికారులు వాటినరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఏఎస్ఐపై కుక్కలు దాడి చేయడంతో మున్సిపల్ అధికారులకు కోటు నుండి నోటీసులు పంపిస్తానని కుక్కలను అరికట్టాల్సిన అధికారులు ఎందుకు అరికట్టడం లేదని వెంటనే మున్సిపల్ అధికారులకు కోర్టు నుండి నోటీసులు పంపించడం జరుగుతుందని ఏఎస్ఐ తెలిపారు.

**వెంటనే చర్యలు తీసుకుంటాం...** అలంపూర్ మున్సిపాలిటీలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని నా దృష్టికి వచ్చింది గతంలో కూడా సమావేశంలో కౌన్సిలర్లు కుక్కలను అరికట్టాలని తీర్మానం చేయడం జరిగింది. తొందరలోనే కుక్కలను అరికట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

**– సరస్వతి, కమిషనర్**

## ఛలో నాగర్ కర్నూల్ సభను విజయవంతం చేయాలి

### - జాతీయ మలాల ఐక్య వేదిక అధ్యక్షుడు గ్యాంగ్ హన్మంతు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జై మాల చలో నాగర్ కర్నూల్ ఈ నెల 27న మాలల ఆత్మీయ సమ్మేళనము బహిరంగ సభకు నారాయణపేట జిల్లాలోని మాలలు నాగర్ కర్నూల్ లో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు ప్రతి గ్రామము నుండి ప్రతి ఇంటి నుండి ఒక్కరి ఇద్దరు చొప్పున మన జాతి సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని నాగర్కర్నూల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు గ్యాంగ్ హన్మంతు పిలుపునిచ్చారు వారి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ మాలల సభ నిర్వహించడం జరుగుతుంది అన్నారు అన్నదమ్ముల లాగా ఉన్న మాల మాదిగల మధ్య కొన్ని రాజకీయ పార్టీలు చిచ్చు పెడుతున్నారని అన్నారు ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని పెంచడానికి ప్రయత్నం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం బి హనుమంతు తమ్మప్ప సీఎం నర్సింహ లక్ష్మప్ప సాబప్ప సింగిల్ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు ఈ బహిరంగ సభకు ఐదు లక్షల మంది హాజరవుతున్నారని అన్నారు

## ఎస్పీ కార్యాలయంలో నేడు రక్తదాన శిబిరం

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10:00 గంటలకు మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని రక్తదానం ఇవ్వాలనుకునే ఉత్సాహవంతులు యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో కోరారు. తల సేమియా పేషెంట్లకు, మెడికల్ ఎమర్జెన్సీ పేషెంట్లకు, క్యాన్సర్ బాధితులకు చాలామందికి రక్తం అవసరం ఉంటుంది కావున రక్తదానం మహాదానం అని యువకులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ తెలిపారు.

## ఎంపీ మల్లురవిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వెల్దండ. మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి ని మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న పార్లమెంట్ సభ్యులు డా. మల్లురవి ని మండల కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసిన మండల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శ్రీను సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్ గుడ్డటి కిష్టాల్. తదితరులు ఉన్నారు

## వివాహితను వేధించిన యువకుడికి వారం రోజులు జైలు శిక్ష : అడిషనల్ ఎస్పీ రామేశ్వర్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట యువకుడు చౌడవోని సాయిరాం నాగర్ కర్నూల్ మండలం కి చెందిన వివాహిత(27) ను వేధించిన ఘటన వెలుగులోకి వచ్చింది. గత కొన్ని రోజులనుండి నిరంతర వేధింపులు భరించలేక ఆమె షీ టీమ్‌ను ఆశ్రయించింది. సాయిరాం తరచూ కొత్త నంబర్లతో లైంగిక వేధింపులు చేస్తున్నట్లు షీ టీమ్ పోలీసుల నిర్ధారణలో తేలింది. షీ టీమ్ అధికారులు శ్రీమతి విజయలక్ష్మి ఎఎస్సై మరియు వెంకటయ్య హెడ్ కానిస్టేబుల్ సిబ్బంది చొరవతో అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశారు. న్యాయస్థానంలో హాజరుపరిచిన సాయిరాంకు 2వ తరగతి న్యాయమూర్తి వారం రోజుల జైలు శిక్ష విధించినట్టు నాగర్ కర్నూల్ ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారి, అదనపు ఎస్పీ %జున% రామేశ్వర్ మీడియాకు వెల్లడించారు. గతం లోనూ సాయిరాం పై ఈవ్ టీజింగ్ చేసిన కేసు ఉందని ఇది రెండవసారి అని తెలిపారు. ఎవరైనా మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆకతాయిలను హెచ్చరించారు. ఎవరికైనా వేధింపులు ఎదురైతే వెంటనే షీ టీమ్ 8712657676 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

## నేడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**మద్దూరు మేజర్ న్యూస్ :** 23/10/2024బుధవారం ఉదయం 9:00 గంటలకు నుండి పల్లెర్ల, మద్దూరు, రేనివట్ల, జాదరావుపల్లి, దొరేపల్లి, గ్రామాలకు కొడంగల్ నియోజకవర్గ (కడ) ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు మంగళవారము మద్దూరు తాహసిల్దారు మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు

## రాకొండలో ఇంట్లో చోరీ పై కేసు నమోదు : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఇంట్లో చోరీపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన కొట్టే మల్లయ్య మంగళవారం మధ్యాహ్నం తన ఇంటికి తాళం వేసి తన భార్య రజితతో కలిసి కూరగాయల కోసం తెలకపల్లి మండల కేంద్రానికి వెళ్లి కూరగాయలు తీసుకుని ఇంటికి వచ్చి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని దుండగులు మల్లయ్య ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో బీరువాలో ఉన్న వస్తువులను చిందర వందర చేసి బీరువా సెల్ఫ్ లో ఉన్న 15000 వేల రూపాయల నగదు,2 గ్రాముల బంగారు కమ్మలు అపహరించినట్లు ఎస్ఐ తెలిపారు మొత్తం 30 వేల రూపాయలవరకు నష్టం జరిగినట్లు తెలిపారు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## వనపర్తి వీఆర్ గా బదిలీ అయిన లింగాల ఎస్సై జగన్

**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల పోలీస్‌స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జగన్ వనపర్తి వీఆర్ గా మంగళవారం బదిలీ అయ్యారు. ఇటీవల ముగ్గురు యువకులను పోలీస్ స్టేషన్లో గుండు చేయించగా అందులో ఒకరు తీవ్ర మనస్థాపనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన తీవ్ర సంచలనం రేపింది. ఇట్టి ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి లింగాల ఎస్సైను వనపర్తి వి.ఆర్ గా బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. వనపర్తి జిల్లా అమరచింత ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై 8 ఫిబ్రవరి 2024 లింగాల యస్సైగా వచ్చిన ఆయన వివాదస్పదంగా బదిలీ కావడం తీవ్ర చార్చనీయశంగా మారింది.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్



**కోస్గి మేజర్ న్యూస్:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేట జిల్లాలోని కోస్గి పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల నిరోధానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రగ్స్ నిరోధ%శీ% పై జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యా%శీ%టీ డ్రగ్స్ కార్యక్రమాల్లో భాగంగానే జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, మొదటగా కోస్గిలోనే అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. మన జిల్లాలో డ్రగ్స్ ప్రభావం అంతగా లేకున్నా, హైదరాబాద్ లాంటి మహానగరలలో వాడుతున్న డ్రగ్స్ ప్రభావం పట్టణ ప్రాంతాలపై ఉంటుందని, డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాలన్నారు. అదే విధంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగ%శీ% పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని మరియు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ నెం 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, కోకెన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు. అనంతరం యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు అధికారులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, డిఆర్డిఓ మొగులప్ప, కోస్గి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించారు. యా%శీ%టీ డ్రగ్స్ పై చేపట్టిన సంతకాల సేకరణలో కలెక్టర్, ఎస్పీ, పుర ప్రముఖులు సంతకాలు చేశారు. అనంతరం మాదకద్రవ్యాలు నిరోధం(సే నో టు డ్రగ్స్)పై విద్యార్థుల అవగాహన ర్యాలీ ని జిల్లా కలెక్టర్, ఎస్పీ జెండా ఊపి ప్రారంభించిన అనంతరం స్థానిక శివాజీ చౌక్ నుంచి రామాలయం వరకు కలెక్టర్, ఎస్పీ విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోస్గి సిఐ దస్రు నాయక్, కోస్గి ఎస్ఐ బాల్ రాజ్, తహసిల్దార్ బక్క శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ భీమప్ప, వైస్ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పై ప్రభుత్వాలు చూయించాల్సింది దయా,జాలి కాదు, వికలాంగులకు హక్కులు కల్పించాలి

### - వికలాంగుల సంఘం రాష్ట్ర సహాయా కార్యదర్శి దశరథ్ డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వికలాంగులపై ప్రభుత్వాలు చూపించాల్సింది దయ జాలి కాదని వికలాంగులకు హక్కులను కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దసరత్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజు జిల్లా కేంద్రంలో జరుగుతున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) నారాయణపేట జిల్లా ప్రథమ మహాసభలకు ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. వికలాంగుల పెన్షన్ పెరుగుతున్న ధర లకు అనుగనంగా కనీసం పదివేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని,వికలాంగులకు సహాయపడుతూన్న సహాయకులకు కూడ పెన్సన్ అమలు చేయాలన్నారు. స్వయం ఉపాధి కోసం వికలాంగులకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ప్రతినెల 5వ తేదీ లోపల అందివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు వికలాంగులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సోచనీయమన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కె. కాశప్ప సంఘం జిల్లా కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. వికలాంగులకు సమస్య ఏదైనా వాళ్ల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం తరపున నిరంతరంగా పోరాడుతున్నామని తెలిపారు. వికలాంగుల హక్కుల జిల్లా గౌరవ అధ్యక్షులు బి బాల్ రామ్ మాట్లాడుతూ వికలాంగుల పట్ల సమాజంలో చిన్న చూపు చూసే పద్ధతిని మానుకోవాలని అన్నారు. ఇటీవలనే ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ కూడా వికలాంగులను కించపరిచేటట్లుగా మాట్లాడారని విమర్శించారు. వికలాంగులను కించపరచడం గాని వికలాంగులపై దాడికి పూనుకొన్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ వికలాంగులు చేస్తున్న ఉద్యమానికి తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి రాధమ్మ అధ్యక్షత వహించారు అంతకుముందు మా మహాసభల ప్రారంభానికి ముందు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం జండా ఆవిష్కరణ ఆ సంఘం అధ్యక్షులు కాశప్ప చేసారు. ఇటీవల మరణించిన ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబాకు సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికి నివాళులర్పించి నిమిషం పాటు మౌనం పాటించారు. వివిధ మండలాల నాయకులు బాబు ,కృష్ణ, మల్లేశు, రాములు స్వరాజు,శ్రీనివాస్ రెడ్డి, బసవరాజ్, బాలరాజ్ ,నరసప్ప, లింగమ్మ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షులు పవన్ జిల్లా నాయ కులు భాను తదితరు లతో పాట వంద మంది వికలాంగులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## శివ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణానికి చెందిన వాసవి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింట్ యజమాని శివ ఇటీవల మరణించాడు.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఫ్లెక్సీ ప్రింటర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర,జిల్లా కమిటీల తరపున 4 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కును అసోసియేషన్ రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులైన తల్లి,భార్యకు అందించారూ.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివ వ్యక్తిత్వాన్ని వివరిస్తూ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ వారికి అండగా ఉంటామన్నారు.అసోసియేషన్ నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి ఖదీర్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు బాలస్వామి, వనపర్తి జిల్లా అసోసియేషన్ నాయకులు గ్రీన్ యాడ్స్ యూసుఫ్, రమేష్,పాష బాలు,గణేష్, రఘు,రవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## బ్యాంక్ ఖాతాలు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి : పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా లోని అన్ని పాఠశాలలకు బ్యాంక్ ఖాతాల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని పి ఆర్ టి యు నారాయణపేట జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి కోరారు. ప్రాథమిక, ప్రాథమి కొన్నత, ఉన్నత పాఠశాలల అన్ని ఉబెర్ బ్యాంకు ఖాతా లు పాఠశాల యాజమాన్య కమిటీ, మధ్యాహ్న భోజనం,అమ్మ ఆదర్శ పాఠశాలల ఖాతాలు కేవలం నారాయణ పేట కెనరా బ్యాంకు లోనే ఉండడం వల్ల బాగా ఇబ్బందిగా ఉంది అని తెలిపారు.ఈ సందర్బంగా బ్యాంకు మేనేజర్ సిబ్బంది కొరత ఉంది అని తెలిపారు.వెంటనే బ్యాంకు ఎ జి ఎం తో సంఘం నాయకులు మాట్లాడారు. వెంటనే వారు ఒక సిబ్బంది ని నియమించి సమస్య ను పరిష్కారం చేస్తాం అన్నారనీ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి, పేట మండలఅధ్యక్షులు రఘువీర్, కృష్ణ అధ్యక్షులు శేఖర్ పాల్గొన్నారు

## పైరవికారులను ఆశ్రయించవద్దు : తహసిల్దార్ ఎల్లయ్య

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్** తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే దరఖాస్తుదారులు నేరుగా అధికారులకు తమపత్రాలు అందించాలని తహసిల్దార్ ఎల్లయ్య తెలిపారు. అధికారుల ఛాంబర్ల ముందు దరఖాస్తుదారులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని రాస్తూ గోడపత్రికలు వెలిశాయి.ప్రతిరోజు మండలంలోని ఆయా గ్రామాల వచ్చే దరఖాస్తుదారులను పైరవీకారులు ముందే ప్రసన్నం చేసుకొని వారి ధ్రువపత్రాలకు ధర నిర్ణయించి ఈ ధ్రువపత్రాలను కట్టలుగా తీసుకొస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. దరఖాస్తుదారులు ఫైరవికారుల చుట్టూ తిరగకుండా నేరుగా అధికారుల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులను సమర్పించి ధ్రువపత్రాలను పొందాలని తహసిల్దార్ తెలిపారు.ఫైరవకారులను నమ్మితే ధ్రువపత్రాలలో తప్పులు జరిగే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుదారులు ఫైరవీకారులను వద్దకు వెళ్లకుండా అధికారులను సంప్రదించాలని దరఖాస్తుదారులకు సూచించారు. రెవెన్యూ అధికారులు పై రవి కారులు తీసుకొచ్చే ధ్రువపత్రాలను తీసుకోకుండా దరఖాస్తు చేసుకున్న వారే వస్తేనే ఆయా ధ్రువపత్రాలను జారీ చేస్తామని తెలిపితే పైరవీ కారుల వ్యవస్థ తగ్గవచ్చని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు

## పెండింగ్ డీఏ పీఆర్సీ లు ఇవ్వాలని నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన తపస్



**మద్దూరు మేజర్ న్యూస్:** పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూతెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పాఠశాల స్థాయిలోనల్ల బ్యాడ్జిల నిరసన కార్యక్రమాన్ని చేపటా ్టరు. మంగళవారము మండల అధ్యక్షులు మల్లేష్ విజయ్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టడం, నూతన నియమాకాలు వెంటనే పూర్తి చేయడం ఎంతో అభినందనీయమే కానీ7 ఉపాధ్యాయ ఉద్యోగు లకు హక్కుగా రావలసిన డిఏలు, పిఆర్సిని గతంలో ఎన్నడూ లేని విధంగా జాప్యం చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మంది పల్లి గ్రామంలో మంగళవారం డిఆర్డిఎ, ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు, మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రం వద్ద ధ్యానాన్ని విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వనిత కుమారి ఏ ఈ ఓ రాధిక, కాంగ్రెస్ నాయకులు శివరాం రెడ్డి, కావలి రంగప్ప, అశోక్ గౌడ్, గోపాల్ రెడ్డి , మహేష్, కంబర వెంకటేష్,డబ్బా రాములు, మహిళ సంఘాల సభ్యులు అగ్రికల్చర్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ డీఏలు వెంటనే ఇచ్చి పిఆర్సి ప్రకటించాలి



**మక్తల్ మేజర్ న్యూస్** పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు. పట్టణ కేంద్రంలోని పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జిల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు. రవీందర్, రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టడం, నూతన నియమాకాలు వెంటనే పూర్తి చేయడం ఎంతో అభినందనీ యమే కానీ ఉపాధ్యాయ ఉద్యోగులకు హక్కుగా రావలసిన డిఏలు, పిఆర్సిని గతంలో ఎన్నడూ లేని విధంగా జాప్యం చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు .జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు దివాకర్, శ్రీనివాస్, రమేష్, జైపాల్, నరేంద్ర చారి, రవి, పుష్పలత, రాజేశ్వరి, అపర్ణ,ఎ ్వాతి, నందిత, శ్వేత, మాధవి, శ్రీదేవి, వెంకటయ్య, శ్రీనివాస్ తపస్ నాయకులు. రవీందర్ రెడ్డి, జగదీష్, నరసింహా, తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించండి ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసిన టౌన్ ఎస్ఐ హరిప్రసాద్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గోపాల్ పేట ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్సై బి హరి ప్రసాద్ వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బదిలీ అయ్యారు. మంగళవారం ఎస్పీ రావుల గిరిధర్ ను కలిసి పట్టణ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు మంగళవారం సాయంత్రం వనపర్తి ఎమ్మెల్యే తోటి మెగారెడ్డి నీ తిరుమల హిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు పోలీస్ శాఖ తరపున ఏ లాంటి అవసరం ఉన్న అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని ఎస్సై హరిప్రసాద్ కు ఎమ్మెల్యే మేఘా రెడ్డి సూచించారు

## శ్రీ పాద శ్రీ వల్లభాపుర క్షేత్రంలో సాప్తాహిక హెూమం



**మక్తల్ మేజర్ న్యూస్** శ్రీపాద వల్లభాపురం క్షేత్రంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి మహా సంస్థాన పీఠం మండల పరిధిలోని పసుపుల శ్రీపాద శ్రీ వల్లభాపురం నందు విశ్వశాంతి మహాయాగం ఈనెల 26 వరకు , సప్త సహస్ర శ్లోక రూప శ్రీ గురు చరిత్ర సాప్తాహిక హెూమం స్త్రీలు,పురుషులచే హెూమం నిర్వహించబడును, ఇట్టి హెూమంలో అందరూ పాల్గొనవచ్చని కమిటీ సభ్యులు తెలిపారు,శనివారం వరకు నిత్య కార్యక్రమములు, ప్రతిరోజు ఉదయము ఎనిమిది గంటలకు యాగశాల ప్రవేశం, హెూమ పూర్ణాహుతి అనంతరం మహా మంగళారతి తీర్థ ప్రసాద వితరణ అన్న సమారాధన జరుగును, మంగళవారం నాడు మూడవరోజు సాప్తాహిక హెూమం ఘనంగా నిర్వహించారు, పూర్ణాహుతి అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు,

## సదానందం గౌడుకు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్** : తెలంగాణ రాష్ట్ర గెస్టు లెక్చరర్స్(1145) వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన అయిల్ సదానందం గౌడును మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రామిరెడ్డి తో పాటు అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు, అతిథుల కు ఉద్యోగ భద్రత సాధించే వరకు మరింత కృషి చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



**మరికల్ మేజర్ న్యూస్:** డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కా రం కోరుతూ తపస్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఉపాధ్యా య ధర్మాగ్రహ దీక్షలో భాగంగా మంగళవారం మరికల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రాథమిక పాఠశాలల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోరంజని, తపస్ మరికల్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్, శ్రీను, రాఘవేందర్, అనిత వివిధ పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ భవనాన్ని నిర్మించాలని ఎంపీకి వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్** : మండల పరిధిలోని మార్చాల గ్రామంలో పోస్ట్ ఆఫీస్ భవనాన్ని నిర్మించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పోస్ట్ ఆఫీస్ భవనం లేక ఇబ్బందుల ఎదుర్కొంటున్నామని మల్లు రవి కి వివరించారు, పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణం వెంటనే చేపట్టాలని ఎంపీని కోరారు, జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాముద్దీన్, గొడుగు జలాలు, అదిరాల యాదయ్య, భాస్కర్, యువజన కాంగ్రెస్ నాయకులు జంగయ్య గౌడ్, గోద యాదయ్య, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన ఎస్సి గంద్రవపల్లి బాలమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు

## వనపర్తి సీఐగా పదవి భాధ్యతలు చేపట్టిన మద్దెల క్రిష్ణ

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మంగళవారం రోజు వనపర్తి సీఐగా మద్దెల క్రిష్ణ పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు.

## వనపర్తి పట్టణ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన బి, హరి ప్రసాద్

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మంగళవారం రోజు వనపర్తి పట్టణ ఎస్సైగా బి,హరిప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రోజు వనపర్తి ఎస్సై బి,హరి ప్రసాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించండి కమిషనర్ నూరుల్ నజీబ్



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని ప్రజలందరూ పరిసరా ల పరిశుభ్రతను తప్పకుండా పాటిం చాలని పురపాలక కమిషనర్ నూరుల్ నజీబ్ కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని 9వ వార్డులో డ్రై డే కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని సుభాష్ నగర్ సమీపంలో ఉన్న రావి చెట్టు దగ్గర, ఆజం బీడీ ఫ్యాక్టరీ సమీపంలో, 3 నెంబర్ బీడీ ఫ్యాక్టరీ దగ్గర పారిశు ద్ధ్య కార్మికులు పరిసరాలను పరిశుభ్రతను చేశారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారం లేకుండా ప్రజలందరూ పురపాలక సిబ్బందికి సహకరించాలని నూరుల్ నజీబ్ కోరారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి, పట్టణ వార్డు ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమర వీరులకు ఘన నివాళులు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి పట్టణ కేంద్రంలోని శిరిడి సాయి కాంప్లెక్స్ లో ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా గాయకుడు రాజారాం ప్రకాష్ హాజరయ్యారు. అనంతరం ప్రేమ్ టైలర్ నానమోని మన్యం షాపులో ఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. టైలర్ నానమోని మన్యం తనవంతుగా సొంత ఖర్చులతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంచడం, వాతావరణ కాలుష్య నివారణలో భాగంగా ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని కాటన్ చేయి సంచులనే వాడాలంటూ స్వతహాగా తన ఖర్చులతో తెప్పించిన కాటన్ బ్యాగులను ప్రజలకు పంచడమే కాక రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సి.కుర్మయ్య, శాంతన్న, ఏసుప్రభు, ఎం.డి బాల్మియా, సూరిబాబు సుంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కురుమన్నకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆల



**కొత్తకొట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పామాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కురుమన్న హైదరాబాద్ లోని అపోలో ఆస్పత్రిలో గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అపోలో ఆసుపత్రికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరమశిస్తూ ప్రగడ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం అందించారు. పరామర్శించిన వారిలో మాజీ ఆల వెంకటేశ్వర్ రెడ్డి తోపాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు వున్నారు.

# విద్యార్థుల జీవితాలలో చెలగాటం..

## - విసి, ప్రిన్సిపల్ పట్టించుకోని సమస్యల వలయంగా వనపర్తి జేఎన్టీయూ కళాశాల
## - రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** సాంకేతిక విశ్వవిద్యాలయంలో విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంలో జేఎన్టీయూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఒక వైఫల్యం అని చెప్పాలి. మూడేళ్లుగా వనపర్తి జేఎన్టీయూ కళాశాల కొనసాగుతున్న అధ్యాపకులు, క్లాస్ రూమ్ లు, మౌలిక సదుపాయాలు, ల్యాబ్ లు వంటి సదుపాయాలు కల్పించకపో వడంలో విద్యార్థులు గగ్గోలు పెడుతున్నారు. ఎవరు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఏకతాటిపైకి వచ్చి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. కనీసం వసతులు దేవుడు ఏరుగు... తినే ఆహారం కూడా కలుషితంగా కావడంతో చదువు అంటేనే భయపడే పరిస్థితి వనపర్తి జేఎన్టీయూ కళాశాలలో నెలకొంది. జెఎన్టియు కళాశాల వీసీ, ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపకులు పెడితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును విద్యార్థులు తారస్థాయిలో మండిపడ్డారు. విద్యా బోధన విషయంలో ఉన్నతాధికారులు పాలకులు విఫలమయ్యారని వారు ఆరోపణలు వెలిబుచ్చారు. ఏది ఏమైనాప్పటికీ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి జేఎన్టీయూ కళాశాలలో మౌలిక సదుపాయాలతో పోటు నాన్నవంతమైన భోజనం అందించాలని వారు విద్యార్థులు డిమాండ్ చేశారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. వనపర్తి నుంచి హైదరాబాద్ కు వివిధ మండలాలకు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రోడ్డు పై జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు ధర్నా చేపట్టడంతో గంట సమయం పాటు ప్రయాణికులకు, పక్కనే ఉన్న మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి కి వెళ్లే రోగులకు వారి సహాయకులకు ఇబ్బందులు కలిగాయి. గంట సమయం పాటు రోడ్డుపై బైఠాయించి విద్యార్థులు చేసిన ధర్నాకు ఏబీవీపీ నాయకులు, బిజెపి నాయకులు మద్దతుగా నిలిచారు. విద్యార్థులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ముడా చైర్మన్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న లక్ష్మణ్ యాదవ్

## - హాజరు కానున్న మంత్రులు ఎమ్మెల్యేలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముడా చైర్మన్ కే. లక్ష్మణ యాదవ్ నేడు( మహబూబ్నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) ముడా చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేపట్టనున్నారు. రాజేంద్రనగర్ సద్దల గుండుకు చెందిన లక్ష్మణ్ యాదవ్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎంవీ ఎస్ జూనియర్ కళాశాలలో 1987– 88 మధ్య ఇంటర్, ఆ తర్వాత బీకాం ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. విద్యార్థి సంఘం నుంచి రాజకీయాల్లోకి ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘంలో చేరి పట్టణ నాయకత్వ స్థాయి నుంచి జిల్లా రాష్ట్రస్థాయికి అంచలంచలుగా ఎదిగారు.ఇంటర్ చదువుతున్న కాలంలో స్టూడెంట్స్ యూనియన్ జైంట్ సెక్రటరీగా విద్యార్థి సమస్యలపై పనిచేశారు. 1989–91మధ్య ఎన్ఎస్‌యుఐ పట్టణ ప్రధాన కార్యదర్శిగా, 1991 – 95 మధ్య ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులుగా 1995 నుంచి 99 వరకు ఎన్ఎస్వి ఐ మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2002–2003లో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగారు. విద్యార్థి సంఘ నాయకుడుగా చురుకుగా పనిచేసి గుర్తింపు తెచ్చుకోవడంతో కాంగ్రెస్ పార్టీ లో 2003 2005 మధ్య పట్టణ కార్యదర్శిగా రాజకీయాల్లోకి వచ్చారు. 2005లో మహబూబ్నగర్ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఎన్నికై అయ్యారు. 2014 నుంచి 2019 వరకు రెండోసారి కౌన్సిలర్ గా పని చేశారు. 2010 నుంచి 17 వరకు మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా పనిచేశారు. 2017 నుండి ప్రస్తుతం వరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ముడా చైర్మన్ పదవి రావడం పట్ల ఆయన అభిమానులు, వార్డు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిబద్ధత, క్రమ శిక్షణ, నమ్మకం కల్గిన వ్యక్తి గా కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు పొందిన అయనను కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూల మాలలు శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ రోజు స్థానిక ఏను గొండ జేజే ఆర్ గార్డెన్‌లో జరగనున్న ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మంత్రులు దామోదర రాజానర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తోపాటు డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు భారీ ఎత్తున తరలిరానున్నారు.

# రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్‌గా కేవీయన్ రెడ్డి నియామకం



**వంగూరు మేజర్ న్యూస్.** రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ గా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం కేవీ నరసింహారెడ్డిని నియమించడంతో మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కె.వి.ఎన్.రెడ్డి రైతుల పక్షపాతి గా ఈ ప్రాంత సాగునీటి కోసం కే ఎల్ ఐ జన సాధన సమితి ఉద్యమాన్ని నడిపారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండితరావు మండల ప్రచార కమిటీ కార్యదర్శి పాండురంగారెడ్డి గుర్తు చేశారు. ఈ ప్రాంత రైతు బిడ్డకు వ్యవసాయ కమిషన్ మెంబర్ గా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహబూబ్‌నగర్ "ముడా" చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంత్రులకు ఆహ్వానం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, నూతన ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ నేడు జరిగే మహబూబ్‌నగర్ "ముడా" చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని, రొడ్లు భవనాలు శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆహ్వానించారు. ఈసందర్భంగా ముడా చైర్మన్‌లక్ష్మణ్ యాదవ్ కు మంత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మహబూబ్‌నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన పుర చైర్మన్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 18వ వార్డులో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్‌తో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను నాణ్యతయుతంగా త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారునికి సూచించారు, ఆయన వెంట యాదయ్య, షకీల్, శేఖర్ శ్రీను ఉన్నారు.

# ఎన్టీఆర్‌లో సివిల్స్ పౌండేషన్ ఫ్రీ కోచింగ్
## - స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా అటానమస్ డిగ్రీ కళాశాల మరియు తెలంగాణ బి.సి స్టడీ సర్కిల్ సంయుక్తంగా సివిల్ సర్వీసెస్ ఫ్రీ ఫౌండేషన్ కోర్సును సంవత్సరానికి రెండుసార్లు 150 గంటల చొప్పున ప్రతి బ్యాచ్ లో స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా 150 మంది విద్యార్థులను రిజర్వేషన్స్ ప్రకారంగా ఎంపికైన వారికి సివిల్ సర్వీసెస్ కై ఉచిత శిక్షణను ఎన్టీఆర్ కళాశాలలో ఇస్తామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ కు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సివిల్స్ సర్వీసెస్ కై ఉచిత శిక్షణ అందిస్తున్న రాష్ట్రంలోనే ఏకైక మహిళా డిగ్రీ కళాశాల కావడం గర్వించదగ్గ విషయం అని తెలుపుతూ సివిల్స్ పరీక్ష విధానాన్ని అర్థం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం సాధించడం సులభమని ఒకప్పుడు వివిధ అంశాలను తెలుసుకునేందుకు గ్రంథాలయాల్లో పుస్తకాలను వెతకాల్సి వచ్చేదన్నారు ప్రస్తుతం అంతర్జాలంలో కూర్చున్న చోటనే ప్రపంచ విషయాలను తెలుసుకునే వీలుందన్నారు ఈరోజు నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ కు 385 మంది విద్యార్థులు వ్రాయడం జరిగింది. వీరిలో 150 మందిని ఎంపిక చేస్తారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్. పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్ ,డాక్టర్. శ్రీదేవి ,వాసంతి పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి జానకి




**పాలమూరు మేజర్ న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి మంగళవారం జిల్లా పోలీసు కవాతు మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీసు శాఖ నిర్వహణ, సిబ్బంది విధులు, ఉపయోగించే ఆయుధాలు, వాహనాలు, సాంకేతిక పరికరాల పని తీరు,పోలీసు అమరవీరుల త్యాగాలు, సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానికులు పాల్గొని పోలీసు శాఖపై తమ ఆసక్తిని వ్యక్తం చేశారు.

# డయాగ్నస్టిక్ ల్యాబ్ సీజ్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ధన్వంతరి డయోగ్నస్టిక్ ల్యాబ్‌ను సోమవారం నారాయణ పేట జిల్లా డిఎంఅండ్ హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి ఆకస్మికంగా ల్యాబ్ సెంటర్‌ను సందర్శించి ల్యాబ్ కు ప్రభుత్వం నుంచి ఎలాంటి పర్మిషన్ లేకపోవడంతో ల్యాబ్ ను సీజ్ చేయాలని మాగనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగజ్యోతికి ఆదేశాలు జారీ చేయడంతో. మంగళ వారం సాయంత్రం రాజశేఖర్ ల్యాబ్ ను సీజ్ చేయడం జరిగిందని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ వెంకటయ్య గౌడ్, పోలీస్ శివకుమార్ ఆధ్వర్యంలో ల్యాబ్ ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456